క్లుప్తంగా

పేదల ఆరోగ్యానికి భరోసా



నగర పంచాయతీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న చైర్‌పర్సన్ జామి హైమావతి

ఆకివీడు: పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష భరోసాగా ఉందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష శిబిరాల్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీపీ, సుగర్ వంటి సమస్యలపై ప్రతి నెలా పరీక్షించుకోవాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గుండె ఆపరేషన్లు, చెవి, కన్ను, ఇతర ఆపరేషన్లు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఏఎన్‌ఎంలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పద్మావతి అమ్మవారికి కంకణోత్సవం



గాజుల అలంకరణలో పద్మావతి అమ్మవారు

భీమవరం(ప్రకాశం చౌక్): జువ్వలపాలెం రోడ్డు ఉన్న పద్మావతివెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని బుధవారం పద్మావతి అమ్మవారికి కంకణోత్సవం (గాజులతో అలంకరణ, సహస్రనామార్చన) ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి రుద్రరాజు గంగాశ్రీదేవి, దేవస్థాన చైర్మన్ మంతెన రామ్‌కుమార్‌రాజు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పతకాలు



బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉండి: నెల్లూరు అమీర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత నెల 31న నిర్వహించిన జాతీయ స్థాయి బాలల చిత్రకళా పోటీల్లో ఉండి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు 14 పతకాలు లభించినట్టు డ్రాయింగ్ టీచర్ డీవీవీ సత్యనారాయణ బుధవారం తెలిపారు. ఆరో తరగతి విద్యార్థిని మోండి ప్రశస్త గీసిన తుమ్మెదలాట చిత్రానికి గోల్డ్‌మెడల్ లభించిందని, అల్లం దివ్యశ్రీ ద్వితీయ, ఏరిచెర్ల ప్రేమ్‌కుమార్, గులంకి మోక్షితశ్రీసాయి, తంగెళ్ల మానస శ్రీవల్లీ, షేక్ హనీఫా, షేక్ అబ్దుల్ అజీత్, వంజరపు వెంకటచందు, పాతిన రాజేశ్వరి, ఎం సాయిచరణ్, దివ్యమనీక, పులి ఉషా, లంకపల్లి ప్రణీత్ కుమార్, వీరవల్లి గహంజలి, వీరవల్లి జననీ వివిధ స్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు. వీరిని బుధవారం ఉండి హైస్కూల్‌లో అభినందించామని తెలిపారు.

ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం

వీరవాసరం: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్యాధికారి ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్‌మేషన్ సిస్టం (హెచ్‌ఎంఐఎస్) ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి సంబంధించిన ఆరోగ్యపరమైన అంశాలతో కూడిన హిస్టరీని నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వెంకటరమణ, శరభేశ్వర ప్రసాద్, సత్యనారాయణ, దేవదాసు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలా పింఛన్ల పంపిణీ

ఆకివీడు: పింఛన్ పంపిణీ పండుగలా నిర్వహిస్తున్నట్టు నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్ పుప్పాల పండు చెప్పారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో కొత్త పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు రూ.3 వేలతో జీవనోపాధి గడుస్తుందన్నారు. వృద్ధుల్ని పోషిస్తున్న కుటుంబాలకు ఆసరాగా పింఛన్ సొమ్ము ఉంటుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రమేష్ మాట్లాడుతూ పింఛన్ సొమ్ము రూ.3 వేలకు పెంచడంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారని చెప్పారు. అవ్వా తాతల అవస్థల్ని చూసి వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారని, వారికి తెల్లవారకముందే పింఛన్ సొమ్ము అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆయా వార్డు ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు, గృహసారథులు, నాయకులు పాల్గొన్నారు.



ఆకివీడు : మాదివాడలో పింఛన్ అందిస్తున్న పుప్పాల పండు, అంబటి రమేష్



పింఛన్ అందిస్తున్న వాలంటీర్ జ్యోతి

ప్రతిపక్షాల నోటికి తాళం

పాలకోడేరు: ఎన్నికల హామీ మేరకు ఏటా పింఛన్ సొమ్ము పెంచుతూ ఈ నెల రూ.3 వేలు పంపిణీ చేయడంతో ప్రతిపక్ష పార్టీల నోళ్లకు తాళం పడిందని ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు) అన్నారు. పాలకోడేరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు మాట్లాడుతూ మాలిస్తే ఖచ్చితంగా నిలబెట్టుకునే ఏకైక సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. పాలకోడేరు మండలంలో కొత్తగా 202 పింఛన్లు మంజూరైనట్టు చెప్పారు. దీంతో లబ్ధిదారులు సంఖ్య 9,478కి చేరిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కాకర్లమూడి నాగేంద్ర కుమార్, మడల సర్పంచ్‌ల సంఘం కార్యదర్శి బొల్లా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఆడాడ లక్ష్మీతులసి, ఎంపీటీసీలు ఆరేపల్లి పెద వెంకటస్వామి, పాలా జ్యోతి, బొల్లం గాంధీ, షేక్ పాపా సాహెబ్, సర్పంచ్‌లు ఇంజేటి మరియమ్మ, చింతపల్లి వెంకటనారాయణ, కడలి నాగేశ్వరి, చిల్లా అనూష, నాయకులు, సుబ్రహ్మణ్య, తోకల సాల్మరాజు, దెందుకూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

చెరుకువాడలో..

ఉండి: మండలంలోని చెరుకువాడలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, గ్రామ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు (శివయ్య) ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. నాలుగు దశల్లో పింఛన్ రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పెంచి ఇవ్వడంతో అవ్వా తాతలకు ఆర్థిక భరోసా ఏర్పడిందని శివయ్య అన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండవేటి సత్యనారాయణ, గుండాబత్తుల సతీష్, బొడ్డు నాగన్న, వీఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెదఅమిరంలో..

కాళ్ల : సీఎం జగన్ ఇచ్చిన హామీ అమలు చేయడంతో పింఛన్‌దారుల కళ్లల్లో ఆనందం నెలకొందని కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామకృష్ణంరాజు అన్నారు. బుధవారం కాళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లోనూ పింఛన్లు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



పాలకోడేరు : కొత్త పింఛన్ అందిస్తున్న ఎంపీపీ చంటి రాజు



ఉండి : చెరుకువాడలో పింఛన్ అందిస్తున్న సర్పంచ్, నాయకులు



కాళ్ల : పెదఅమిరంలో పింఛన్ అందజేస్తున్న జయరామకృష్ణంరాజు

పాడి పరిశ్రమ అభివృద్ధే లక్ష్యం

భీమవరం అర్బన్: పాడి పరిశ్రమ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని మండల పశు వైద్యాధికారి పి.పుండరీబాబు అన్నారు. భీమవరం మండలం శ్రీరామపురం గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన పశువులకు గాలి కుంటు నివారణ టీకాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు సబ్సిడీపై దాణా, ప్రమాదవశాత్తు పశువు మృతి చెందితే ఇన్సురెన్స్ ద్వారా రూ.30 వేలు, అమూల్ ద్వారా పాల సేకరణతో పెంపకం దారులకు లాభాలు, పశువులు ప్రమాదవశాత్తు గాయపడినా, లేక ఈనేందుకు ఇబ్బందులు పడుతున్నా పశు సంచార వాహనం ద్వారా సేవలు, పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా వ్యాక్సిన్లు ఇస్తున్నారని తెలిపారు. వీటిని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో 35 ఆవులకు, 140 గేదెలకు గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి-2 మౌర్య సత్యేంద్ర, పశు వైద్య సిబ్బంది, పశు పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామపురంలో పశువులకు వ్యాక్సిన్‌లు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

నేడు రాయలంలో..

రాయలంలో గురువారం గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పుండరీబాబు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

సీఎం జగన్ పాలనలో పేదలకు మేలు

భీమవరం(ప్రకాశం చౌక్): పేదలకు మేలు చేసే సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు అన్నారు. బుధవారం 35వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ మళ్లీ ఎందుకు కావాలి కార్యక్రమం ఏఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డులో నాయకులు ర్యాలీ నిర్వహించి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురువేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో రాజు మాట్లాడుతూ నవరత్న పథకాల అమలుతో పేదలకు ఆర్థిక భరోసా ఏర్పడిందని చెప్పారు. ప్రజలు మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకూ మేలు జరిగేలా సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల నరసింహరాజు, కామన నాగేశ్వరరావు, కోడే యుగంధర్, విజయలక్ష్మి, నల్లం రాంబాబు, గంట సుందర్‌కుమార్, చెల్లబోయిన సూర్యప్రకాష్, పాలవెల్లి మంగ, రేవూరి గోగురాజు, చెన్ను చంటి, ముత్యాల చంటి, మొట్టమురళి, గొట్టుముక్కల పద్మనాభరాజు, కరిమూల్ల బాషా, గుంటి ప్రభు, వేంద్ర దుర్గా, కానుబోయిన వెంకటరమణ, పెన్నాడ శ్రీను, అల్లూరి నాగవల్లి, తూళ్లూరి చంటి, మానేపల్లి నాగన్న బాబు, మద్దుల కరుణాకర్, పేచ్చేటి ప్రసాద్, 3, 5 సచివాలయాల సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



35వ వార్డులో వై ఎపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

కొత్తపూసలమర్రులో ఉచిత వైద్య శిబిరం

భీమవరం అర్బన్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జల్లా కొండయ్య అన్నారు. భీమవరం మండలం కొత్తపూసలమర్రు గ్రామంలో గాయత్రి హాస్పటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ జల్లా కొండయ్య మాట్లాడుతూ తీరప్రాంత గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో సుమారు 400 మంది వైద్య సేవలు పొందారని చెప్పారు. హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ వేగిరాజు రాధాకృష్ణంరాజు మాట్లాడుతూ కె.ప్రశాంత్, వి.రామకృష్ణంరాజు, పి.మౌర్యచంద్ర, గైనకాలజిస్టు కె.లక్ష్మీ విజేత, వి.సతీష్ పర్యవేక్షణలో షుగర్, బీపీ దగ్గు, విష జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగీ, గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపునొప్పి, లివర్, కామెర్లు, హైపటైటీస్, ఆల్కహాల్‌కు సంబంధించి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



కొత్తపూసలమర్రులో బాలికను పరీక్షిస్తున్న వైద్యుడు

త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రారంభం

భీమవరం (ప్రకాశం చౌక్): స్థానిక త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి ఆరు రోజుల 105వ ఆరాధనోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు సన్నాయి మేళాలు, సంగీత కచేరీలతో శోభాయాత్ర పట్టణ ప్రధాన వీధుల్లో వైభోగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు, కారుమూరి ఆదిత్య మాట్లాడుతూ దాతల సహకారంతో ఉద్దండులైన విద్వాంసులతో త్యాగరాజ ఆరాధనోత్సవాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నిర్వాహకులు చెరుకువాడ వెంకట్రామయ్య, రంగసాయి మాట్లాడుతూ 1919లో గునుపూడిలో సార్వా ధర్మయ్య ఈ ఉత్సవాలను ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కార్యూరి ప్రకాష్, కార్యూరి సత్యనారాయణ మూర్తి, కారుమూరి చినబాబు, గంధం విశ్వేశ్వరరావు, వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: భీమవరం మండలం గొల్లవానితిప్ప విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో లైన్ల మరమ్మతుల నిమిత్తం గురువారం గూట్లపాడు, కొత్తపూసలమర్రు, దొంగపిండి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

అగ్రహారంలో వికసిత్ భారత్

ఉండి: ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అందజేస్తుందని జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు అన్నారు. బుధవారం మండలంలోని ఎన్నార్పీ అగ్రహారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సూరవరపు కనకదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ మున్నలూరి సువర్ణలక్ష్మి, ఏఓ బి.సంధ్య, పంచాయతీ కార్యదర్శి జేవీటీ నాయుడు, సూరవరపు వెంకటాచార్యులు, గలావిల్లి ధనుంజయ, వైఎస్సార్ సీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్



మంగరాజు

భీమవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేలు పెన్షన్ అందజేయడం అభినందనీయమని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. బుధవారం ఆయన స్థానిక లంకపేటలో విలేకర్లతో మాట్లాడారు. టీడీపీ హయాంలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్స్ ఇచ్చే వారని, నేడు 67 లక్షల మందికి పెన్షన్స్ అందుతున్నాయని చెప్పారు. చంద్రబాబు పాలనకంటే సుమారు ఐదు రెట్లు పెన్షన్ల నిమిత్తం సీఎం జగన్ ఖర్చు చేస్తున్నారని వివరించారు. చంద్రబాబు, పవన్‌లు చెప్పే అబద్ధాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని చెప్పారు. మరో 30 ఏళ్ల పాటు సీఎంగా జగన్ కొనసాగుతారని తెలిపారు. సమావేశంలో ఎ.దాస్, రాంబాబు, బి.సునీల్ బాబు, బి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'



సీసలిలో ఖోఖో ప్రారంభిస్తున్న రాంబాబు

కాళ్ల : ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా కాళ్ల మండలంలో ఖోఖో పోటీలు నిర్వహించారు. యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏలూరుపాడు, కాళ్ల, కలవపూడి, సీసలి, కోపల్లె జెడ్పీ హైస్కూల్స్‌లో ఆటల పోటీలు నిర్వహించారు. ఆయా సచివాలయాల నుంచి 30 జట్లు ఆటల్లో పాల్గొన్నాయి. సచివాలయ ఉద్యోగులు, పార్టీ నాయకుల సమక్షంలో క్రీడలు నిర్వహించారు.

క్రికెట్ పోటీలకు యశ్వంత్ రాయల్ ఎంపిక



భీమవరం: చెన్నైలోని హిందుస్తాన్ యూనివర్సిటీలో ఈనెల 7 నుంచి నిర్వహించే సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు విష్ణు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి కె.యశ్వంత్ రాయల్ ఎంపికయ్యాడని కళాశాల పీడీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల కంచికచర్లలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చి జేఎన్‌టీయూకే టీమ్‌నకు ఎంపికయ్యాడన్నారు. జేఎన్‌టీయూకే తరపున పాల్గొని ప్రతిభ కనబర్చాలని కళాశాల డైరెక్టర్ దశిక సూర్యనారాయణ ఆకాంక్షించారు. యశ్వంత్‌ను ప్రిన్సిపాల్ ఎం.వేణు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

విద్యతోనే మహిళలకు సముచిత స్థానం

భీమవరం: మహిళలకు సముచిత స్థానం విద్యతోనే సాధ్యమని సావిత్రిబాయి పూలే ఉద్యమించారని పీఎస్‌ఎం బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి అన్నారు. అరసవల్లి ఈశ్వరమ్మ వీర వెంకట చారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీఎస్‌ఎం హైస్కూల్లో సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ నాటి మహనీయులను స్మరించుకోవాలన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయాలు మహిళల్లో సంపూర్ణ విద్యతో ముందుంటున్నాయని తెలిపారు. అనంతరం స్థానిక ఆరు మున్సిపల్ హైస్కూల్లో విశిష్ట సేవలు అందిస్తోన్న ఉపాధ్యాయులు సుధ, శ్రావణి, చిట్టి కుమారి, షర్మిల, భేగం, ఉమా మహేశ్వరి, ఎండీ అనిఫా, ఝాన్సీలను సత్కరించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాళ్ల : ఎంఈఓ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



భీమవరం : ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



పాలకోడేరు : గొరగనమూడిలో సావిత్రి బాయి పూలేకు నివాళులర్పిస్తున్న బాలకృష్ణ

మహిళా ఉపాధ్యాయులకు సత్కారం

కాళ్ల : మహిళా ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తి అని ఎంఈఓ ఎ.రవీంద్ర అన్నారు. కాళ్ల ఎంఈఓ కార్యాలయం, కోపల్లె హైస్కూల్‌లో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. సావిత్రిబాయి పూలే మహిళల హక్కుల కోసం చేసిన సేవలను ఎంఈఓ కొనియాడారు. మండలాల్లో మూడు ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 జి.కనకరాజు, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీరామకృష్ణ, మురళి, స్వామి, కృష్ణమూర్తి, సాయివర్మ, శంకరరావు, కల్కిమూర్తి, గణేష్, ప్రసాద్, పాపారావు, కిశోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భారత మహిళలకు పండుగరోజు

పాలకోడేరు: మహిళల హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతి మహిళలకు పండుగ రోజని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు పొన్నమండ బాలకృష్ణ అన్నారు. గొరగనమూడిలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఆమె ప్రసాదించిన అక్షరభిక్షతోనే మహిళల జీవితాల్లో వెలుగు రేఖలు ప్రసరించాయని గుర్తుచేశారు. కుల, మత, పితృస్వామ్య, ఆధిపత్య సంకెళ్ల మధ్య నలిగి కృంగిపోయిన మహిళా జాతికి విముక్తి కలిగించిన క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమెకు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బళ్ల పరమేశ్వరరావు, గోడి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.